

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

# ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 17 | అక్టోబర్ | 2025 | పేజీలు : 20





# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

## వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ సందర్శించిన మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని హరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్‌ను 25 వ శిక్షణలో భాగంగా గత తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి మిగతా 2లో..

## ఒలింపిక్స్ లో పతకాలు సాధించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

5 లో



## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2 లో





8 లో

# పేదల కలల్ని సాకారం చేసేందుకు కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

వెంకటాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి సీతక్క

## నవ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలల దీక్షలు ప్రారంభం



2 లో

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు సంబందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21నుండి పలు కార్యక్రమాలను నిర్వహించ బడుతాయని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలమ్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో పోలీసుల ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన 3 ఫోటోలు మరియు తక్కువ నిడివి 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 25వ తేదీ లోపు జిల్లా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్,10, 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన,ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ,ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను,సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్,మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు మరియు అవగాహన పెంపొందించే అంశాలకు సంబంధిం చి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,షార్ట్ ఫిల్మ్ లు మాత్రమే పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నెల 25 వ తేదీ లోపు వరంగల్ సీపీ కార్యాలయంలోని పి. ఆర్. ఓ కు అందజేయాల్సి ఉంటుందని పేర్కొ న్నారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భ ంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా అందజేయాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంద న్నారు .విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీపీ సూచించా రు. వ్యాసరచన అంశం డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు. కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి పాల్గొనండి https://forms.gle/jaWLdt2yhNrMpe3eA మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయాలన్నారు. వ్యాసాన్ని పేప్ప రాసి, దానిని చిత్రం లేదా పిడిఎఫ్ ఫార్మాట్లో (500 పదాలు మించకూడదు) అప్లోడ్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించబోయే కార్యక్రమాలలో,పోటీలలో విద్యార్థులతో పాటు,ఔత్సాహి కులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాల్సిందిగా వరంగల్ సీపీ పిలుపునిచ్చారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, అక్టోబర్ 16(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన కొయ్యల సమ్మయ్య అనారోగ్యంతో నిన్న నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో మరణించడం జరిగింది. మృతుడి కుటుంబానికి ముప్పనపల్లి సహాయ నిధి దాతల సహాయంతో గురువారం రోజున కుమారుడు సాయికి సమ్మయ్య దహన సంస్కారాలకు కోసం 7వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు పాల్గొన్నారు.

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

మొదటి పేజీ తరువాయి..

సందర్శించారు. శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ తో ముఖాముఖి మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన జీవితంలో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను, ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యతల గురించి తెలుసు కోవడానికి వచ్చిన మీ అందరికీ అభినంద నలు, మీరు ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం మీరు ఇక్కడి నుంచి వెళ్ళాక మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా నాలుగవసారి వరల్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాల మీద మరియు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ మంత్రిసీతక్క పర్యాటక రంగానికి






మరియు మేడారంకి ఏవిధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో, టూరిజం తెలంగాణలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్ కి ప్రజలకు పర్యాటకం ఏ విధంగా దోహద పడుతుందనే అంశాల గురించి వివరించారు.ఈరోజు శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద మరియు సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ క్యాంపుకు వచ్చి వాలంటీర్స్ కి ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ గురించి వివరించారు.డాక్టర్ జి మహేష్ హెరిటేజ్ ఆఫ్ తెలంగాణ మీద ప్రసంగించారు.ఆ తర్వాత డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ తెలంగాణ టూరిజం ప్రొడకట్స్ తెలంగాణ టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది తెలంగాణ టూరిజం యొక్క విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

## నవ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలల దీక్ష లు ప్రారంభం

కాజీపేట అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లాలోని క్యాతంపల్లి గ్రామంలో తెలుగు రాష్ట్రాలలో ఏకైక నవనాగ క్షేత్రం గా పిలవబడుతున్న నవ నాగ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానం లో ఆశ్లేష నక్షత్రం పురస్కరించుకొని వివాహం, సంతానం, సకల కార్యసిద్ధికి, సర్పదోష నివృత్తికి ఆశ్లేష బలి పూజ నిర్వహించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా సుబ్రమణ్యం ఉపాసకులు మాట్లాడుతూ పూజ ప్రతి నెల ఆశ్లేష నక్షత్రంలో నిర్వహించబడుతుంది. మళ్లీ మాసంలో నవంబర్ 26వ తేదీన మార్గశిర శుద్ధ షష్టి సుబ్రహ్మణ్య షష్టి ఉన్నందున చాలామంది భక్తులు సుబ్రమణ్యా స్వామి దివ్య ఆశీస్సులు, అనుగ్రహం కోసం భక్తులు మాల వేసుకుని దీక్ష ప్రారంభించి 41 రోజులపాటు స్వామివారి సేవలో ఉంటారు. అదేవిధంగా 21 రోజుల మాల వేసుకునే వారు కార్తీక పౌర్ణమి రోజున, 11 రోజుల దీక్ష తీసుకునేవారు నవంబర్ 15న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దీక్ష మాల వేసుకోవచ్చు. ఈ సుబ్రహ్మణ్య స్వామి మాల ధారణ అనేది ఒక పవిత్రమైన, విశేషమైన సంకల్పంతో కూడిన ఆచారంగా భావిస్తారని, సుబ్రమణ్యా స్వామిని కార్తికేయుడు, షణ్ముఖుడు, మురుగన్, స్కందడు అని పిలుస్తారు. ఈ మాల ధారణ యొక్క విశిష్టత సుబ్రమణ్యేశ్వరుడు సర్ప రూపముగా భావించబడతాడు. జాతకంలో రాహు-కేతు దోషాలు, కాలసర్ప దోషాలు ఉన్నవారు ఈ స్వామి వారిని ఆరాధించడం ద్వారా ఆ దోషాల నుండి విముక్తి లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు. మాల ధారణ ధరించడం వలన ఈ దోష నివారణకు ఒక మార్గంగా ఉంటుంది. సుబ్రమణ్యా స్వామిని సంతాన దాతగా భావిస్తారు. మాల ధారణ స్వామి ఆరాధన ద్వారా సంతానం లేని వారికి సంతాన సౌభాగ్యం కలుగుతుందని వంశాభివృద్ధి జరుగుతుందని భక్తులు నమ్ముతారు. స్వామి బాల రూపంలో దర్శనం ఇస్తాడు కాబట్టి తన రూపంతో బిడ్డలను ప్రసాదిస్తాడని భక్తులు భావిస్తారు. సుబ్రమణ్యా స్వామిని పూజించడం వల్ల నేత్ర రోగాలు, చర్మవ్యాధులు తగ్గుతాయని ఆయురారోగ్య, ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. అలాగే, ఆయన దేవసేన అధిపతి (దేవతల సేనాధిపతి) కావడం వల్ల ఆయనను ఆరాధిస్తే దైవ శక్తి లభించి విజయాలు లభిస్తాయని అంటారు. మాల ధారణ అనేది ఒక విశిష్ట కఠోర దీక్ష. ఈ దీక్ష సమయంలో పాటించే నియమ నిబంధనలు (బ్రహ్మచర్యం, సాత్విక ఆహారం, క్రమం తప్పకుండా దైవ ధ్యానం) భక్తులను ఆధ్యాత్మిక మార్గంలోకి నడిపి ఇంద్రియ నిగ్రహాన్ని, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. సుబ్రమణ్యా స్వామి మాల ధారణ అనేది భక్తులు తమ సంకల్పాలు నెరవేరడానికి, దోషాలు తొలగడానికి, స్వామివారి అనుగ్రహం పొందడానికి చేసే ఒక భక్తి మార్గమని సుబ్రహ్మణ్యస్వామి ఉపాసకులు గంట పవన్ కుమార్ శర్మ తెలిపారు.



## ప్రభుత్వ హాస్పిటల్ లోనే డెలివరీ కావాలి

### వైద్య అధికారుల పని తీరు మెరుగు పడాలి

### నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంటుందని దాన్ని కాపాడుకునే విధంగా వైద్య అధికారులు సేవాలాందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. వైద్య సేవలకు సంబందించిన వివిధ అంశాల మీద పీహెచ్ సి ల వారీగా జిల్లా వైద్య అధికారి, అన్ని పీహెచ్ సి ల మెడికల్ అధికారులు, సూపరవైజర్ లతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య సేవల విషయం లో మెడికల్ అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి లలో అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలు ఉన్నాయన్నారు.అందుకు తగ్గట్టు గా డాక్టర్ లు తమ విధులను నిర్వర్తించాలన్నారు.ప్రసవాలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రి లోనే జరగాలని,క్లస్టర్ లెవల్ సమీక్షా సమావేశాలు నిర్వహించి పురోగతి సాధించాలన్నారు.మాతృ ఆరోగ్యం , పోషణ కార్యక్రమం క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, స్ట్రోక్ నివారణ, నియంత్రణ జాతీయ కార్యక్రమం, బాల ఆరోగ్యం, టీకా కార్యక్రమం, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, వెక్టార్ బోర్న్ వ్యాధి నియంత్రణ కార్యక్రమం, సీజనల్ వ్యాధులు తదితర కార్యక్రమాల పురోగతి ని కలెక్టర్ ప్రతీ పీహెచ్సి మెడికల్ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఫీల్ స్థాయి పర్యవేక్షణను మరింత బలపరచాలని, నివేదికల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచాలని, అన్ని ఆరోగ్య సూచికలను సమయానికి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీవర్ సర్వే ను నవంబర్ 15 వరకు కొనసాగించాలన్నారు.జిల్లా లోని ప్రభుత్వ రీసెడెన్షియల్ విద్య సంస్థ లలో చదువుతున్న ప్రతీ విద్యార్థి కి ఇచ్చిన హెల్త్ కార్డు లో ఉన్న పరీక్ష లను నెలరోజులో పూర్తి చేయాలన్నారు.పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువు తో పాటు వారి ఆరోగ్యన్ని కూడా కాపాడవలసిన అవసరం మెడికల్ అధికారుల మీద ఉందన్నారు. సమావేశానికి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కె. మల్లికార్జునరావు ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశం


హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 16 మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎంఏ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్లినిక్ లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి ( పి సి బి ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాలతో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శించాలన్నారు. సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు, క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్కిప్షన్ రాసే విధంగా ఐఎంఏ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమిచ్చారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు, అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ విషయమై అసోసియేషన్ ల ప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




## హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ కమిషనర్



హసన్పర్తి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, హన్మకొండ – కరీంనగర్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై సీపీ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలు అభిమానాన్ని పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



# ఈనెల 18న జరిగే బీసీ రాష్ట్ర బంద్ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మద్దతు

### రాష్ట్ర కమిటీ సభ్యులు మండల వెంకన్న




తొర్రూరు,అక్టోబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ ఊడుగుల లింగన్న అధ్యక్ష తన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపి ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, మరియు ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టివేసిన. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది అన్నారు. న్యాయసమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు, అన్ని పాల్గొని బందును విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయపరమైన డిమాండ్ ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం నేడు భావిస్తుందన్నారు. కావున రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంస్థలు బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొని సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పిలుపునిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న , చివరి యాకన్న, ఉడుగుల పెద్ద లింగన్న, తండ సురేష్, లింగన్న ,నక్క యాకన్న, గద్దల లింగన్న, సంపత్, వల్లపు సాయిలు, జక్కుల యాక సాయిలు, దొనకల్ ఎల్లయ్య, ఎస్ కే సాజన్, దొనికే ఉపేంద్ర, యాసారపు యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డైట్ మెనూ పక్కాగా పాటించాలి

**కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం**

**(కెజిబీవీ) ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**ప్రతీ సబ్జెక్టు మీద పిల్లల విద్యా సామర్ధ్యాలను పెంపొందిం చాలి**

**కేజీబీవీ, మోడల్ స్కూల్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య):ప్రతీ సబ్జెక్టు మీద పిల్లల విద్యా సామర్ధ్యాలను పెంపొందిం చాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కురవి మండలం నేరేడ గ్రామంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, తరగతి గదులు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు.తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనలను స్వయంగా పిల్లల విద్యా సామర్ధ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ డిజిటల్ తరగతులు, ద్వారా , అందుకు అనుగుణంగా సంబంధిత టీచర్స్, పిల్లల హాజరు శాతం పెంచాలని సూచించారు.డైట్ మెనూ ప్రకారం రుచికరమైన,నాణ్యమైన, ఆహారాన్ని అందించాలని, తాజా కూరగాయలు, స్వచ్ఛమైన ఆహార పదార్థాలతోనే బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, సిద్ధం చేయాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పిల్లల యొక్క హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలని వారి యొక్క ఆరోగ్య మానసిక సమస్యలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని, వసతి గృహంలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండే చర్యలు తీసుకోవాలని సూచించారు.వసతి గృహాల పరిసరాలు తరగతి గదులు మరుగుదొడ్లు తదితర ప్రదేశాలలో క్రమం తప్పకుండా పక్కాగా సానిటేషన్ నిర్వహించాలని తద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాలు,అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దారులు,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్ ద్వారా మూడు రోజులు అన్ని వసతి గృహాలను తనిఖీలు పరిశీలనలు చేశారని, హెల్త్ ఎడ్యుకేషన్,న్యూట్రిషన్, సానిటేషన్, లపై నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక వసతి గృహం స్పెషలాఫీసర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.





## బుగులోని జాతరకు తగిన ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: రేగొండ మండలం బుగులోని జాతరకు భక్తులకు తగిన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులో నవంబర్ 4,5,6 తేదీలలో జరుగు బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, ఆర్టీసీ, రెవెన్యూ, విద్యుత్, వైద్యము, మరియు ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావే శానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. జాతర సందర్భంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా సక్రమమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అడిషనల్ కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, డిఎఫ్ఓ, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఈవో శ్రీనివాస్, జాతర చైర్మన్ గంగుల.రమణా రెడ్డి, డిఎస్పీ సంపత్ రావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓ, జిల్లా స్థాయి అధికారులు, సంబం.దిత శాఖల ప్రతినిధులు మరియు జాతర కమిటీ పాల్గొన్నారు.

# ఇసుక రవాణాలో అక్రమాలకు తావివ్వద్దు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబరు 16, మేజర్ న్యూస్: ఇసుక రవాణాలో పర్యవేక్షణ లోపం రావొద్దని కఠినంగా వ్యవహరించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, గృహ నిర్మాణ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణం సీజ్ చేయాలని, అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రీచ్ ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాభితా, ఇతర ప్రభుత్వ పనులు పూర్తి అయిన వివరాలు ఎంపిడిఓ కు ఇవ్వాలని, పూర్తి అయిన పనులకు ఇసుక రవాణాను అరికట్టాలని తెలిపారు. మన జిల్లా ప్రజలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, ఇతర జిల్లాలకు లేదా ప్రాంతాలకు రవాణా పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు.అక్రమ ఇసుక నిల్వలు ఉంచితే అవి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఒక రోజుకు ఒక వాహనానికి మాత్రమే జారీ చేసిన కూపన్ ఆధారంగా ఒక ట్రిప్పు రవాణాకు అనుమతి ఉంటుందని, కూపన్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక లోడు వేసే వాహనాలపై సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణదారులు ఇసుక కొరకు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ పొందాలని, గుర్తించిన రీచ్ల నుండి మాత్రమే రవాణా చేయాలని సూచించారు. ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక రవాణాకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విధుల నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుక రవాణాలో జిల్లాకు ఎలాంటి చెడ్డ పేరు తెవొద్దని పారదర్శకంగా, నిస్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందని తెలిపారు. పటిష్ట పర్యవేక్షణ వల్ల ఫలితాలు ఉంటాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు జారీ చేసిన కూపన్ల నివేదిక అందజేయాలని తెలిపారు. తక్షణ సమాచారాన్ని వాట్సప్ గ్రూపులో పెట్టాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ల జాబితా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, డిపిఓ శ్రీలత,భూపాలపల్లి నియోజకవర్గ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# ఒలింపిక్స్ లో పతకాలు సాధించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలి



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ అండర్- 23 అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





హనుమకొండ, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: జాతీయస్థాయి క్రీడల్లో తమ ప్రతిభను చాటి ఒలింపిక్స్ లోనూ పతకాలు సాధించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్స్ జాతీయస్థాయి పోటీలను ఎంపీ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 16,17,18 తేదీల పాటు నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల పట్ల ఒక విజన్ ను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. రానున్న మూడు నాలుగేళ్లలో ఒలింపిక్స్ కూడా హైదరాబాద్ నగరంలో నిర్వహించేందుకు ప్రణాళికతో ఉన్నారని, ఇందులో భాగంగా తెలంగాణ ఎంపీలు అంతా కలిసి పి.టి.ఉష ను కలిసినట్లు పేర్కొన్నారు. క్రీడల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో వెళ్తున్నారని తెలిపారు. క్రీడాకారులు ఒలింపిక్స్ లో పతకాలు సాధించే విధంగా హైదరాబాద్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ తర్వాత అన్ని అవకాశాలు ఉన్న జిల్లా వరంగల్ అని ఇందులో భాగంగానే జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు స్పోర్ట్స్ కు పెద్ద గ్రౌండ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఉందని తెలిపారు. జేఎన్ఎస్ లో క్రీడాకారుల కోసం మంచి భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జేఎన్ఎస్ లో పలు అభివృద్ధి పనులను చేయించారని పేర్కొన్నారు. ఇంకా స్టేడియంలో ఏవైనా మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. క్రీడాకారులు ఈ జాతీయ స్థాయి పోటీలలో తమ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో గెలిచినా ఓటమి చెందిన ఒకేలా ఉండే విధంగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. వరంగల్ లో జాతీయస్థాయిలో స్పోర్ట్స్ ఈవెంట్ జరగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పోటీలలో 940 మంది పాల్గొనడం ఇందులో 300 వరకు బాలికలు పాల్గొంటుండగా, 20 మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి పాల్గొంటున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మట్టిలో మాణిక్యాలుగా తమలోని క్రీడా ప్రతిభను చాటాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ లో 21 ఈవెంట్లలో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో వరంగల్ లో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి పోటీలు స్ఫూర్తిగా నిలవాలన్నారు . క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో పాల్గొనడమే విజయమని పేర్కొన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చారన్నారు. స్టేడియంల అభివృద్ధి, క్రీడాకారులకు కోచింగ్, స్కాలర్షిప్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న జెఎన్ఎస్ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. స్టేడియంలో గతంలో పెద్ద ఎత్తున జాతీయస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారని, ఈసారి కూడా జాతీయ స్థాయి పోటీలు ఇదే స్టేడియంలో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రెండు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. కోటిన్నర వ్యయంతో ఇండోర్ స్టేడియంలో అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. స్టేడియంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పూర్తి చేసినట్లు చెప్పారు. స్టేడియం ను మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. స్టేడియంలో విద్యుత్ లైట్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను అభివృద్ధి చేసే విధంగా స్పోర్ట్స్ పాలసీని తీసుకురాగా, కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. క్రీడల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి గుగులోత్ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వరరావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, పోలీస్ ఇన్స్పెక్టర్, సీనియర్ అథ్లెట్ పుల్యాల కిషన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, తదితరులతోపాటు కోచ్ లు, స్పోర్ట్స్ అధికారులు, వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.


# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి

ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 16 (మేజర్ న్యూస్): పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పార్కులో సౌకర్యాలు మెరుగుపరచాలి

శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

భూపాలపల్లి లో పర్యటించిన సిరికొండ

భూపాలపల్లి మేజర్ న్యూస్ ప్రతినిధి అక్టోబరు 16, మేజర్ న్యూస్: ఆచార్య జయశంకర్ ఉద్యానవనంలో మార్నింగ్ వాకింగ్ చేసిన సందర్భంగా స్థానిక సింగరేణి జిఎం కి ఫోన్ చేసి పార్క్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి సూచించారు. అనంతరం జయశంకర్ విగ్రహం వద్ద సిరికొండ కాంప్లెక్స్ ఖదిరుల్లా టీ స్టాల్ వద్ద పారిశుధ్య కార్మికులతో కలిసి టీ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.






## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

### రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



వరంగల్, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి కార్యాలయం నుండి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విసిలో డిఆర్ఓ , ఆర్డీవో వరంగల్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్:దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మీద హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దశల వారీగా నిర్మాణాలు జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి లబ్ధిదారులకు బిల్లు లు వచ్చేలా అధికారులు కృషి చేసి వారికి ఆర్థిక ఆసరా కలిగించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో మరుగు దొడ్లు నిర్మించుటకు లబ్ధిదారులకి వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు.డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకుబ్రిక్, సిమెంట్, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు కు రుణాలను అందించాలన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితా ను గ్రామ స్థాయి లో పరిశీలన అధికారులను నియమించి మరోసారి ఆ జాబితాను క్షుణ్ణం గా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే దేవాలయాలుగా నిలవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే దేవాలయాలుగా నిలవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందించాల్సిన కనీస సదుపాయాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం కలెక్టరేట్ లో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే దేవాలయాలుగా నిలవాలన్నారు. పాఠశాలల నిర్వహణ, శుభ్రత, మౌలిక వసతు ల కల్పన, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, డిజిటల్ తరగతుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు మంచి పరిసరాలు కల్పిస్తేనే వారు విద్యలో పురోగతి సాధించగలరన్నారు. పాఠశాలల్లో వసతుల కల్పన, ఎఫ్ ఆర్ సి ద్వారా విద్యార్థుల హాజరు,విద్యార్థుల యుడైస్, అపార్ లో నమోదు, మధ్యాహ్న భోజన పథకం, యూనిఫామ్ లు, పాఠ్యాచరణ అమలు తదితర అంశాలపై కలెక్టర్ విశ్లేషణాత్మ కంగా చర్చించారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాల అభివృద్ధిపై వ్యక్తిగత బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. మండల విద్యా అధికారులు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా స్థాయికి నివేదించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభంలోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలన్నారు. ప్రాథమిక తరగతులలోనే తెలుగు, ఇంగ్లిష్ చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి రావాలన్నారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులకు బోధించి 10వ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె విధిగా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలుంటే కంప్లైంట్ బాక్స్ లో వేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు, ఏ ఎస్ ఓ వేణుగోపాల్ మండల విద్యా శాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

### రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బె న్ష లోమ్, ఆర్డీ వో లు, తహసీల్దార్ లు పాల్గొన్నారు



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### సివిల్ తగాదాలు న్యాయస్థానంలో పరిష్కరించుకోవాలి

### సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు

### నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్



గీసుగొండ అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గీసుకొండ సిఐ డి.విశ్వేశ్వర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు,ఆర్థిక లావాదేవీల సమస్యలు పోలీస్ స్టేషన్ లో పరిష్కరించబడవని,సివిల్ తగాదాలను ప్రజలు సంబంధిత న్యాయస్థానాలలో పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీసులు శాంతి భద్రతలు కాపాడడం కోసం 24 గంటలు శ్రమిస్తున్నారని, ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగించిన,నేరానికి పాల్పడిన,నేరాన్ని ప్రేరేపించిన, ఇతరులను కించపరిచినట్టు, రెచ్చగొట్టినట్టు సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టిన లేదా ఇతర ఏ విధమైన నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా రక్షణ కొరకై,నేర నియంత్రిణ ,నేర పరిశోధనకు ఉపయోగపడే సిసి కెమెరాలను నివాసాలకు కాలనీలలో ఏర్పాటు చేసుకోవలని సూచించారు.ప్రజలు మత్తు మాదక ద్రవ్యాల బారిన పడవద్దని,మత్తు పదార్థాలు రవాణా చేసిన,కలిగి ఉన్న, సేవించిన చట్టరీత్యా నేరమని,అలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 సదుపాయాన్ని వినియోగించుకొని సత్వర సహాయాన్ని పొందవచ్చని అన్నారు.ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి వారి ఫిర్యాదులను పోలీసులకు అందివ్వాలని అన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 16, మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి అంబేద్కర్ స్టేడియంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన, జెండా ఆవిష్కరన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ క్రీడలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ





విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, సహనాన్ని కూడా పెంపొందిస్తాయని చెప్పారు. క్రీడా రంగంలో ముందుకు సాగేందుకు విద్యార్థులకు తగిన ప్రోత్సాహం, సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ గారు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు , జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కోటా రాజబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, అక్టోబరు 16, మేజర్ న్యూస్ : ఓటరు దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.గురువారం హైదరాబాదు ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ఓటరు కార్డులు, ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఓటర్ కార్డు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఫారం 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నూతన ఓటర్ కార్డుల కొరకు నమోదు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తపాలా శాఖ ద్వారా ఓటరు కార్డుల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని, పంపిణీ చేయబడిన వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూతు స్థాయి అధికారులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ రవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల సెక్షన్ డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆజంనగర్ లో విద్యుత్ షాక్ తో యువరైతు మృతి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, అక్టోబరు 16, మేజర్ న్యూస్: భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామానికి చెందిన కారుకూరి తిరుపతి (26) అనే యువ రైతు గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. ఆజామ్ నగర్ గ్రామానికి చెందిన తిరుపతి తనకున్న రెండు ఎకరాలతో పాటు నాలుగున్నర ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగా పొలం వద్దకు వెళ్లి పోలానికి మోటార్ ద్వారా నీరు పెట్టేందుకు స్టార్టర్ వద్దకు వెళ్లి మోటార్



ఆన్ చేసే క్రమంలో విద్యుత్ వైరు స్టార్టర్ బాక్స్ కు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాక ప్రమాదవశాత్తు యువరైతు మృతిచెందనంతో హాజరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య శ్రీజ కొడుకు బన్నీ ఉన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత భూపాలపల్లి విద్యుత్ అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.

# మద్యం దుకాణాల అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

**దరఖాస్తులకు ఈనెల 18న ముగుస్తున్న గడువు**

**అక్టోబర్ 23న లక్కీ డ్రా**

**ఇన్చార్జి జిల్లా ప్రొహిబిషన్**

**ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ కుమార్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య ): మద్యం దుకాణాలు 2025- 27 అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఇన్చార్జి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రవీణ్ కుమార్ కోరారు. గురువారం మహబూబాబాద్ కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఇన్స్పెక్టర్లు, చిరంజీవి, బిక్షపతి, అశోక్ లతో కలిసి ఆయన ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వం ఐఎంఎల్,పాలసీ - 2025- 27, ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు జిల్లాలోని 61 షాపుల కోసం గెజిట్ ద్వారా దరఖాస్తులను కోరడం జరిగిందని, ఇప్పటివరకు 353 దరఖాస్తులు వచ్చాయని, ఇంకా రెండు రోజుల సమయం ఉన్నందున దరఖాస్తు ద్వారాలు తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రవీణ్ కుమార్ కోరారు.అందుకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మొదటి అంతస్తులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు



చేయాలనుకునే వారి కోసం దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందించడం జరుగుతుందని, జిల్లాలోని 61 మద్యం దుకాణాల కు సంబంధించి పూర్తి వివరాలను ఫ్లెక్సీ ల రూపంలో పొందుపరచడం జరిగిందని,దరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్టోబర్ 23, ఉదయం 11 గంటలకు పట్టణంలోని ఏ బి ఫంక్షన్ హాల్లో లైసెన్సుల కోసం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు, దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం ఎనిమిది గంటలకే



ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలని కోరారు.ఫంక్షన్ హాల్ లో అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందన్నారు కావున జిల్లాలోని 61 షాపులకు లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మరియు దరఖాస్తుదారుల నుండి మంచి స్పందన ఉందని, రాబోయే చివరి రెండు రోజులలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.



# పేదల కలల్ని సాకారం చేసేందుకు కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

### వెంకటాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును మంత్రి సీతక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని అన్నారు.పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని, పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు.ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు–కూలీలకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో సన్నవరి వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.7లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం,17లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ముందుకు వెళ్తున్నాయని స్పష్టం చేశారు.



గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# సీసీఐ కే నేరుగా పత్తి విక్రయించండి

### కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి

### రైతులు మద్దతు ధర పొందండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.పత్తి కొను గోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బె న్ష లోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ॅ మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జీన్నింగ్ మిల్ యాజమాన్యం వారితో గురువారం





కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 1,26,119.35 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని.... 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచన వేశారన్నార మొత్తం జిల్లా లో 15 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారుఅతి త్వరగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ప్లాన్ చేయాలన్నారుఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు ఏఎంసి ల వారీగా లోకల్ కమిటీ లను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందేలా కృషి చేయాలన్నారు. లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు.సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశం లో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, విద్యుత్ డిఈ గణేష్, ట్రాన్స్పోర్ట్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి కాటన్ పర్చేసింగ్ అధికారులు లు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, జనగామ, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులు జీవన్ కుమార్, భాస్కర్, జీన్నింగ్ మిల్ యజమానులు పాల్గొన్నారు.



# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ లో నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా భవనంలోని సివిల్, ఎలక్ట్రికల్ పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ప్రతి అంతస్తు లోని నిర్మాణ స్థితి గతులను తెలుసుకొని, అట్టి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, వైద్య పరికరాల అమరికను, మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖాధిపతులలో వారి శాఖలకు కేటాయించిన స్థలములో మార్పులు , ఇతర అవసరాల గురించి చర్చించారు. ప్రతి దశలో పనుల పురోగతిని తనిఖీ చేస్తూ, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల న్నారు. సమావేశంలో యం. జి. యం. హాస్పటల్ సూపరింటెండెంట్ కిషోర్, కెఎం సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్. ఎం.వోలు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఇంజనీర్లు, ఎల్ , టి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా

# వేగవంతంగా చేపట్టాలి



### ధాన్యం, పత్తి, మక్క, కొనుగోలు పై సమగ్ర కార్యాచరణ

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా వ్యవసాయ పరిధిలో వచ్చే ధాన్యం, పత్తి, మక్క (మైజ్) పంటల కొనుగోలు ప్రక్రియపై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సమీక్షా సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం, పత్తి, మైజ్ తదితర పంటలను ప్రభుత్వ మద్దతు ధరలపై కొనుగోలు చేయడంలో ఏ విధమైన ఆలస్యం చోటు చేసుకోకూడదని, ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు రైతు పంట నమోదు, కొనుగోలు కేంద్రాల లభ్యత, మద్దతు ధరలు, తూకపు యంత్రాల సక్రమ వినియోగం, శుద్ధి, టార్పాలిన్స్, గోదాములు వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు, రైతు సమాఖ్యల సహకారంతో సమాచారాన్ని గ్రామ స్థాయిలో చేరాలని సూచించారు.కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా నీటి, విశ్రాంతి, మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి తాము పర్యవేక్షించే ప్రాంతంలోని కొనుగోలు కేంద్రాల పనితీరును నిత్యం పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖాధికారులు, ఎంఈఓ లు, హెచ్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పశు వైద్య అధికారి రాజశేఖర్

తాడ్వాయి అక్టోబర్15మేజర్ న్యూస్: గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని గంగారం79, బంజర ఎల్లాపూర్ 67పశువులకి గాలి కుంటు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.నవంబర్ 14 వరకు గ్రామాలలో వ్యాక్సిన్ వేస్తారని 3 నెలలు దాటిన అన్ని ఆవు, గేదె జాతి పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలన్నారు. రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాక్సిన్ వేసుకోవడం వలన రోగాలను నివారించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ ప్రసన్న,వెటర్నరీ అసిస్టెంట్ రాజు,గోపాలమిత్ర రాంబాబు, శ్రీనాథ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతోనే తల్లిని కోల్పోయి అనారోగ్యం బారినపడిన చిన్నారికి మంత్రి సీతక్క చేయూత



తాడ్వాయి అక్టోబర్ 16మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని గుత్తికోయ గూడెంకి చెందిన వెట్టి సంతోష్ భార్య వెట్టి సోనీ ఇటీవల పండంటి బాబుకు జన్మనిచ్చింది.ఈ క్రమంలోనే మగ శిశువుకు జన్మనిచ్చిన అనంతరం దురదృష్టవశాత్తు బాబు తల్లి సోనీకి పస్కలు (జాండిస్)తో మరణించారు, బాబుకు కూడా పస్కలు (జాండిస్) తల్లి పాల ద్వారా సోకి అనారోగ్యానికి గురైయ్యాడు. ఈ విషయాన్ని తెలు సుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క తెలియడంతో బాధితులను వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి ప్రత్యేక చికిత్సను అందించమని ఎం జిమ్ సూపరింటెండెంట్ కు ఆదేశించారు. గురువారం మంత్రి పీఏ సంతోష్ వరంగల్ లోని ఎంజీఎం వెళ్లి బాధితులను కలిసి ఎంజీఎం వైద్యులతో బాబు ఆరోగ్యం విషయమై బాధితుడితో మంత్రి సీతక్క ఫోన్లో మాట్లాడారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తక్షణ ఆర్థిక సాయం తన పీఏ ద్వారా పంపినట్లు తెలిపారు.తన బాబు ఆరోగ్యం కాపాడేందుకు సహకరించి,మెరుగైన వైద్యం అందేలా కృషి చేసి,ఆర్థిక సాయం చేసిన మంత్రి సీతక్క కు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్న గంగారం మైతాపురంలో ఉచిత వైద్య శిబిరం

### మాతా శిశువు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 16 సూర్య: మెజర్మెంట్స్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం గురువారం సబ్ సెంటర్ నూగురు లోమాతా శిశువు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరంచిన్న గంగారం మైతాపురంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది గ్రామాలలో గ్రామస్తులకువ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని గ్రామస్తులకు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ గ్రామంలో వైద్య శిబిరం నిర్వర్తించి





గర్భవతులు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం. రక్తపోటు వంటి వ్యాధిగ్రస్తులకు నెల వారి మందులు ఇవ్వటం జరిగింది జ్వరం ఉన్నవారికి రక్తపుత సేకరణ ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు చేయటం జరిగింది బాలింతలకు తల్లులకు వ్యాధి నిరోధక టీకాల తప్పక వేపించాలని అవగాహన కల్పించడం జరిగిందికార్యక్రమంలో పాల్గొన్న హెచ్ ఇ ఓ .కోటిరెడ్డి స్టాఫ్ నర్స్ స్వప్న. హెల్త్ అసిస్టెంట్స్ రాఘవులు ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.





# భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు





### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి భవన నిర్మాణాలకు అనుమతుల జారీ కోసం క్షేత్ర స్థాయి లో పరిశీలన

వరంగల్ టౌన్, అక్టోబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి స్పష్టం చేశారు. నూతన భవనాల నిర్మాణాలకు అనుమతుల మంజూరు బడా భవన నిర్మాణాలకు ఆక్యుపేన్సి సర్టిఫికెట్ ల జారీకై గురువారం కమిషనర్ నగర పరిధి లోని ఎక్సైజ్ కాలనీ, శ్రీనివాస కాలనీ, బ్యాంక్ కాలనీ, సాయి గణేష్ కాలనీ, చింతగట్టు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పర్యటించి నమోదు చేసిన వివరాలను కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ భవన నిర్మాణాల అనుమతులకోసం దరఖాస్తు చేసిన నేపథ్యం లో సూచించిన ధృవ పత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తే చట్టం కు లోబడి అనుమతులు, ఆక్యుపెన్సీ మంజూరు చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారికి అనుమతులు ఇవ్వడం జరగదని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఏసిపిలు యెర్షాద్ ,రజిత తదితరులు పాల్గొన్నారు.


# బీసీ జేఏసీ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు




### బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి లను మద్దతు కోరిన బీసీ జేఏసీ నేతలు



హనుమకొండ టౌన్, అక్టోబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 18 వ తేదీ శనివారం నిర్వహించబోయే బీసీ జేఏసీ బందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం భారతీయ జనతా పార్టీ హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ని, ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి లను బీసీ జేఏసీ నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లు దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తుమ్మెల శోభారాణి , బిసి జేఏసీ నాయకులు కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారు తెలిపారు అన్ని వర్గాల ప్రజలు, స్కూలు, కాలేజీలు, పెట్రోల్ బంకులు ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాలు, అన్ని వర్గాల ప్రజలు బందులో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాను నాయక్ , వలబోజు శ్రీనివాస్, అరణ్య రెడ్డి , సంద్ర మధు , కూతురు రాజు, అల్లం మల్లికార్జున , పిట్టల రమేష్ ,జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# కన్స్ట్రక్షన్ డెమాలిషన్ ప్లాంట్ ఏర్పాటు కు చర్యలు చేపట్టండి

### సిడిఏంఏ డా.టి కే శ్రీదేవి

### హైదరాబాద్ నుండి దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష

### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్




వరంగల్ టౌన్, అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: కన్స్ట్రక్షన్ డెమాలిషన్ ప్లాంట్ ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని సిడిఏంఏ డా.టి కే శ్రీదేవి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశం లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఏం ఏ నగరం లో చేపట్టనున్న బయో మైనింగ్ తో పాటు కన్స్ట్రక్షన్ డెమలిషన్ ప్లాంట్ ఏర్పాటు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆర్ ఎఫ్ పి పిలవడం జరిగిందని టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఎస్ఈ సత్యనారాయణ సిఏంహెచ్ఓ డా.రాజారెడ్డి ,ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చాగల్లులో ఘనంగా పోషణ మాసోత్సవాలు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య):ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణమాసోత్సవాలలో బాగంగా చివరి రోజైన గురువారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని చాగల్లులోని 1,2,3,4,5 వ అంగన్వాడీ కేంద్రాలలో పోషణమాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పసిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా జంక్ ఫుడ్ గురించి వివరించి ఆరోగ్య కరమైన పౌష్టిక అలాగే అనుబంధ ఆహారాల ను తీసుకోవాలని తెలపడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు,బాలింతలకు, పాలిచ్చే తల్లులకు చిన్న పిల్లలపోషణపై సలహాలు ఇచ్చారు.చిరు ధాన్యాలపై, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవని తెలియజేశారు.అనంతరం పోషణమాస ఉత్సవాల ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి,అరుణ,తిరుమల,జయలక్ష్మి,మరియమ్మ, గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి




## చీమల సందీప్

కాటారం, అక్టోబర్ 16, మేజర్ సూర్య న్యూస్: యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ అన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు బుధవారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల కమల్ హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి తీసుకోవలసిన వ్యూహాలు, పార్టీ బలోపేతం కోసం చేయవలసిన చర్యలపై నాయకులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి యువతను పార్టీ తో కలిపి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకుల త్యాగాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరేలా ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవను తమ ధ్యేయంగా చేసుకోవాలని పేర్కొన్నారు. నేటి నుండి పాత యూత్ కాంగ్రెస్ కమిటీల రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, గడ్డం క్రాంతి, రెబల్ రాజ్ కుమార్, మోత్కూరి అవినాష్, సాదుల శ్రీకాంత్, బక్కతట్ల వినీత్, జాటోత్ వంశీ నాయక్, నగేష్ యాదవ్, మంథని పట్టణ అధ్యక్షుడు పెంటారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ నుంచి పడిన వ్యక్తిని ఎంజీఎం కు తరలించిన 108 సిబ్బంది



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్16,మేజర్ న్యూస్(సూర్య):మహారాష్ట్రకు చెందిన అవినాష్ (33) అనే వ్యక్తి గురువారం తెల్లవారేజామున 3 గంటల ప్రాంతంలో సికింద్రాబాద్ నుంచి బళ్ళార్ష వెళ్తున్న దక్షిణ ఎక్స్ప్రెస్ రైలు లో నుంచి ప్రమాద వశాత్తు పడిపోయాడు. స్టేషన్ మాస్టర్ సమాచారం అందించగా 108 సిబ్బంది వెంటనే స్పందించి బాధితున్ని 2 కిలోమీటర్లు రైల్వే ట్రాక్ నుండీ స్టేచర్ సహాయంతో తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఈఎంటి రాజేందర్ పైలెట్ రాజన్నా బాధితునికి ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు.

# మృతుల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ నాగజ్యోతి

తాడ్వాయి అక్టోబర్ 16మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కొప్పుల రాజారాం తండ్రి కొప్పుల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు.అలాగే కాల్వ చర్ల సంపత్ తండ్రి దశదినకర్మకు హాజరై స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.అనంతరం నరసయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ధైర్యంగా ఉండాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య,మండల ఉపాధ్యక్షులు చల్ల రజినీకర్ రెడ్డి,మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య,మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్,మాజీ ఎంపిటిసి సోలం వెంకన్న, జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, మాజీ సర్పంచ్ లు గడ్డం అరుణ, చిడం బాబురావు,గుర్రం సమ్మిరెడ్డి,సిద్దబోయిన శివరాజ్,పూర్రి స్వరూప,మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి అశోక్,తాడ్వాయి మాజీ ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్,సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, గోపాలపురం సతీష్ చారి,మొక్క భాస్కర్,నేలటూరి కాళిదాస్, నేలటూరి సతీష్,పబ్బోజు రాజు, గ్రామకమిటి



అధ్యక్షులు గజ్జెల మహేష్,గజ్జెల సమ్మయ్య, యూత్ నాయకులు సంకె ప్రణయ్,ప్రసాద్ చారీ,పీర్ల నరేష్, గోపన బోయిన కొమురయ్య, గోపనబోయిన ఉషాలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా తోటకూరి శ్రీకాంత్ గౌడ్



ములుగు టౌన్, అక్టో బర్ 16, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ నియామక మయ్యారు. ఈ సందర్భం గా గురువారం జిల్లా కేం ద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయి స్ భవన్లో బీసీ జేఏసీ సాధన కోసం బీసీ కులస్తులు, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లాలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడమే కాకుండా పటిష్టమైన నాయకత్వాన్ని బలపరిచే దిశగా యువ నాయకుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, 42 శాతం రిజర్వేషన్ సాధించేంత వరకు అందరినీ ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమం కొనసాగిస్తానని పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక



తాడ్వాయి అక్టోబర్ 16మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యా శాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆమోదంతో ఉపాధ్యాయులతో కలిసి గురువారం మండల కేంద్రంలో ని ఎమ్మార్సీ లో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు.ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా బాణాల సుధాకర్,విద్యాసాగర్, మానేశ్వరరావు,పుష్పనీలా, అలాగే స్కూల్ అసిస్టెంట్ గా సమ్మయ్య ,సురేందర్, రజిత, పద్మజ, శ్రీవాణి, రజిత ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ కేశవరావు, వివిధ ఉపాధ్యాయుల సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు సోలం కృష్ణ ,మానేశ్వరరావు, నారాయణ రావు, పాపారావు, లక్ష్మయ్య, రాజు భుజంగరావు భాస్కర్, శాసన్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జెఏసి జేడీ మల్లంపల్లి మండల ఇంచార్జిగా జింక వేణు



జేడీ మల్లంపల్లి అక్టోబర్ 16 (సూర్య మేజర్ న్యూస్ ) : బిసి జేఏసీ మల్లంపల్లి మండల ఇన్చార్జిగా జింక వేణు నియామకమయ్యారు.
ఈ మేరకు గురువారం ములుగు జిల్లా కేంద్రం లోని రిటైర్డ్ ఎంప్లాయ్ భవన్ లో బీసీ జేఏసీ ఏర్పాటు కోసం నాయకులు సమావేశమ య్యారు. దీనికి ప్రజా సంఘాలకు జెఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గం తో పాటు మల్లంపల్లి మండల ఇన్చార్జిగా జింక వేణును నియమించారు. మండలంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు, పటిష్టమైన నాయకత్వాన్ని బలపరిచేందుకు యువకుడైన జింక వేణును ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. అనంతరం వేణు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ఇంచార్జిగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసి, 42శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు అందరని కలుపుకొని ఉద్యమం చేస్తామని అన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులెవరు మధ్య దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు**

**మహిళ సంఘాల బలోపేతానికే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**1 కోటి 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేయించే బాధ్యత నాది**


**ఈ సీజన్ నుంచే మద్దతు ధరతో బోనస్ కూడా రైతుల ఖాతాలలో జమ**

**మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్16,మేజర్ న్యూస్(సూర్య): రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.గురువారంస్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని,మధ్య దళారులను ఆశ్రయించి నష్ట పోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2,389రూపాయలు, రెండవ గ్రేడ్ ధాన్యానికి 2,369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. రైస్ మిల్లర్లు ధాన్యం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి వేరే వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు.రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు 23వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుందని, సీజన్ కు 4నుండి 5వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ కూడా రైతులకు పక్షాన ప్రభుత్వం నిలుస్తుందన్నారు.నమిలిగొండ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అందుకు గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. నమిలిగొండ గ్రామ ప్రధాన రహదారి ఇరుకుగా ఉందని ఆ రోడ్డును వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్డు వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. రోడ్డు వెడల్పు పనులకు ఇప్పటికే 60లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. గ్రామస్తులు అందరు సహకరిస్తే సంక్రాతి నాటికీ ఆ 60లక్షలతో పాటు మరో 60లక్షలు మంజూరు చేసి మొత్తం 1కోటి 20లక్షలతో గ్రామం ప్రారంభం నుండి సబ్ స్టేషన్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయాని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో డిఎస్ వెంకన్న, డిఆర్ డివో వసంత, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో విజయశ్రీ, ఏవో చంద్రన్ కుమార్, ఎపీఎం ప్రసాద్, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు, మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్, బూర్లలత శంకర్,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా నాయకులు నీల గట్టయ్య,కొలిపాక సతీష్, సింగపురం వెంకటయ్య, పురుమాని ఐలోని,మోటం ప్రభాకర్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం ఆసుపత్రిలో మెరుగైన దంత సేవలు

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి

వర్ధన్నపేట అక్టోబర్16 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మేరుగైన దంత సేవలు అందించడం జరగుతుందని దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి , డాక్టర్ అపర్ణలు తెలిపారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎం రజిత అనే వికలాంగురాలికి దంతలు పూర్తిగా పుచ్చిపోయి ా కేవలం చిగురులు మాత్రమే ఉండడంతో ఫిట్స్, నరాల బలహీనత ఉండడంతో జనరల్ ఫిజిషియన్ వైద్యులు హరీష్ సలహా మేరకు రక్త పరీక్ష, బిపి, షుగర్ పరిక్షలు నిర్వహించి వికలాంగురాలు రజిత పుచ్చి పళ్లను చిగురు వేరు చేయు ఓపెన్ ఎక్స్ట్రాక్షన్ పద్దతిలో విజయవంతంగా తొలగించడం జరిగింది. దంత వైద్యులు భరత్రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో






మేరుగైన దంత వైద్య సేవలు అందించడం జరుగతుందని ఎలాంటి దంత సమస్యలు ఉన్న ప్రజలు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థుల కెరీర్‌పై అవగాహన కార్యక్రమం

- ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం
- విద్యార్థులు భవిష్యత్తు కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి
- ప్రణాళిక బద్ధమైన విద్యతో ఫలితాలు సాధ్యం
- పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం
- ప్రధానోపాధ్యాయుడు పల్లా వేణుమాధవ రెడ్డి



దంతాలపల్లి,అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు భవిష్యత్తు కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రణాళిక బద్ధమైన విద్యతో ఫలితాలు సాధ్యమని, పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం అత్యవసరమని దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా వేణు మాధవరెడ్డి అన్నారు.గురువారం పాఠశాలలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కెరీర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు, విద్యార్థులు ఆసక్తికి అనుగుణంగా కెరీర్ ను ఎంచుకునేందుకు హాలండ్ కోడ్ యాక్టివిటీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి మాట్లాడుతూ హాలండ్ కోడ్ యాక్టివిటీ అనగా విద్యార్థుల ఆసక్తులు,వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ఒక కార్యకలాపం (వాస్తవిక, పరిశోధనాత్మక, కళాత్మక,సామాజిక, ఔత్సాహిక, సాంప్రదాయ) లను వర్గీకరిస్తుందని,ఈ కార్యకలాపం విద్యార్థి ఏ రకానికి చెందినవారో గుర్తించ డానికి, ఆ రకానికి సరిపోయే కెరీర్ మార్గాలను అన్వేషించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.పదవ తరగతి తరువాత కెరీర్ ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థికి ఒక దిశా నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా,విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ భాట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్,వెబ్ సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి కార్యక్రమం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు ప్రతినిధులను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి,స్టాఫ్ సెక్రటరీ సురేందర్ గుప్తా,ఉపాధ్యాయులు మంజుల, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# బంద్‌ను విజయవంతం చేయాలని ప్రచారం

కేసముద్రం,అక్టోబర్ 16: రాష్ట్ర బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని ఈనెల 18వ తేదీన రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో విజయవంతం చేయాలని కోరుతూ ఎంసిపిఐ యు -ఏఐసీటియు ల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి జరగాలంటే

42 శాతం రిజర్వేషన్స్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన తదుపరి స్థానిక ఎన్నికలు నిర్వహిం చాలని అన్నారు. బీసీల పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, ఆ దిశగా జరుగుతున్న పోరాటాలలో భాగంగా ఈనెల 18 తేదీన జరిగే రాష్ట్ర బంద్ ను ఎంసిపిఐ యు పార్టీ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు.

బంద్ లో ఎం సిపిఐ యు-ఏఐసిటియు కార్మిక సంఘం ప్రత్యక్ష పోరాటాలలో పాల్గొన నున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పలుస సంపత్, కంకల శ్రీనివాస్ ,అంకిరెడ్డి వీరన్న, తండ శ్రీనివాస్, అంకిరెడ్డి రాంబాబు, ఎండి రహీం, కాకి సంతోష్, వాంకుడోత్ శ్రీను పాల్గొన్నారు.




## బీసీ బంద్ విజయవంతం చేయాలని పిలుపు



భీమదేవరపల్లి, అక్టోబర్ 16(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 18న నిర్వహించనున్న బీసీ బంద్ విజయవంతం చేయాలని గురువారం నాయకులు పిలుపునిచ్చారు. బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం సరైన వాటా లభించాలన్న డిమాండ్‌తో నిర్వహించే ఈ బంద్‌కు ప్రజలు, వ్యాపారులు, హెూటల్ యజమానులు, వాణిజ్య వర్గాలు సహకరించాలని కోరారు. బీసీలకు రావలసిన వాటాలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని నాయకులు ఆరోపించారు. బీసీలకు 42 శాతం హక్కు దక్కేలా ఆ నిష్పత్తిని రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్, ఆదరి శ్రీనివాస్, మండల సురేందర్, ఆదరి రవీందర్, అప్పని బిక్షపతి, దస్తరి శ్రావణ్ కుమార్, మాచర్ల సదానందం, నాగరాజు, ఆదరి రమేష్, అలుగు సంపత్, బోడ బాలరాజు, తిరుపతి, సదానందం, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బంద్‌కు పిలుపు

– బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్



నర్సింహుల పేట అక్టోబర్ 16 సూర్యా మేజర్ న్యూస్. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కొరకై రాష్ట్ర బందుకు పిలుపు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్. మహబూబాబాద్ జిల్లాలో అన్ని వర్గాల మద్దతు కోరుతూ ఈనెల 18వ తేదీన జరుగనున్న బీసీ రాష్ట్ర బంద్‌ను మహబూబాబాద్ జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు, వివిధ కుల సంఘాలు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని జిల్లా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. బీసీలకు రావలసిన వాటాలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు.ఈ బంద్ బీసీ వర్గాల రాజ్యాధికార హక్కుల సాధన కోసమే నిర్వహిస్తున్నమని, సమాజంలోని అన్ని వర్గాలు ఏకమై ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. బంద్‌కు అందరూ సహకరించి, శాంతియుతంగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బంద్ కు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వండి

జేఏసీ కన్వీనర్ కొలిపాక వెంకన్న



కేసముద్రం,అక్టోబర్ 16: విద్య,ఉద్యోగ, రాజకీయా లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించుటకు రాష్ట్ర జేఏసీ ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ప్రజలందరూ స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని జేఏసీ కన్వీనర్ కొలిపాక వెంకన్న గురువారం ఓ ప్రకటనలో కోరారు.ఈ బంద్ కు విద్యాసంస్థలు ,వ్యాపార సంస్థలు, రవాణా వ్యవస్థ తోపాటు అన్ని వర్గాల ప్రజలు ,అన్ని రంగాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ సామల నరసయ్య, కంచ వెంకన్న, పోకల శ్రీనివాస్ ,శీలం సత్యనారాయణ, మామిడాల శ్రీనివాస్, రామడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

- సిపిఆర్ తో పునర్జన్మ
- ప్రతి ఒక్కరూ సిపిఆర్ నేర్చుకోవాలి
- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి



దంతాలపల్లి,అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): గుండెపోటుతో ఊపిరి ఆగిపోయిన వారికి పునర్జన్మ ప్రసాదించడానికి సిపిఆర్ పద్ధతి ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.వైద్యాధికారి డాక్టర్ కవిత అధ్యక్షతన వైద్య,108 సిబ్బందికి నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ (ఎన్సిడి) విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర రావు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి సిపిఆర్ ఎలా చేయాలి అనే దానిపై ప్రాక్టికల్ గా చూపిస్తూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుండెపోటు కేసులు పెరుగుతున్నాయని,ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అటువంటి వారికి సిపిఆర్ తో ప్రథమ చికిత్స అందిస్తే ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడతారన్నారు. అత్యవసర సేవలు అందించే ఏఎన్ఎంలు, 108 సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సిపిఆర్ పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి నేర్చుకొని ఉండాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు,పల్లె దవాఖాన డాక్టర్లు వాణి,అనూష, చందు,హెచ్వీలు మంగమ్మ,సుజాత, బీమ్లా నాయక్ ,ఎంఎల్హెచ్పిఎస్ లు వెంకటేష్,అన్వేష్,రేవతి,మమత,చైతన్య, మహేశ్వరి, అంజలి, స్టాఫ్ నర్స్ లు స్వప్న, కవిత, పద్మ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.





## ప్రధానోపాధ్యాయులుకు ఘనంగా వీడ్కోలు





దేవరుప్పుల అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదోన్నతిపై నిడిగొండ ఉన్నత పాఠశాలకు వెళ్లిన అంబటి అంజయ్య, డిప్యూటేషన్ పై పనిచేసి తన మాతృ పాఠశాలకు వెళ్లిన చైతన్య లను పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తల్లిదండ్రుల పక్షాన ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాధవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రంగా పాఠ్యాంశాలను బోధించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల అంకిత భావంతో పనిచేసే వారికి కావలసిన సౌకర్యాల సాధన జీవన నైపుణ్యాలు బోధించే పాఠాలు విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకోవాలని తరగతి గదిలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉల్లాసంగా ఉండాలని కోరారు. ఉపాధ్యాయురాలు చైతన్య మాట్లాడుతూ నేను ఉపాధ్యాయురాలిగా చేరిన మొదటి సంవత్సరం సింగరాజు పల్లి లో పనిచేయడం అదృష్టంగా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం లభించిందని విద్యార్థులకు కృత్యదార బోధన చేయడం ద్వారా సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వీడ్కోలు పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులు రాగి జావ త్రాగడానికి అవసరమైన గ్లాసులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్కుల అంజయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నోముల పద్మ ఎస్ఎంసి మాజీ చైర్మన్ తాళ్లపల్లి ఐలయ్య ఉపాధ్యాయులు దిలీప్ రెడ్డి సునీత శ్రావణి లతోపాటు సోమలక్ష్మి సోమక్క యాదగిరి భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలి

- న్యాయమైన పోరాటానికి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు
- రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



పాలకుర్తి అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్ చేశారు.గురువారం పాలకుర్తిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపకపోవడం ద్రోహమైన చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం బిల్లులను ఆమోదించకపోవడం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. 42 శాతం పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్రంలో రిజర్వేషన్ అమలుకై ఉద్యమాలు వస్తున్నాయని, వాటికి సంపూర్ణ మద్దతు తమ పార్టీ తెలియజేస్తుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ పై పాల్గవర్గ పార్టీలకు చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలుపై రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, పార్లమెంట్లో చట్టం తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అనంతోజు రజిత, జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగరాజు, నాయకులు తూర్పాటి సారయ్య, గాదేపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ గొప్పతనాన్ని చాటి చెప్పుతున్న బాలాజీ టూర్ గ్రూప్ సభ్యులకు అభినందనలు
- తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



దేవరుప్పుల అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలను సమస్యాత్మక ప్రాంతమైన జమ్ము కాశ్మీర్ పహల్గాంలో నిర్వహించడం బాలాజీ టూర్ గ్రూప్ సభ్యుల ధైర్యసాహసాలను మెచ్చుకోవచ్చని తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని పహల్గాంలో బతుకమ్మ ఆడిన బాలాజీ టూర్ గ్రూప్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన దారుణమైన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. అలాంటిది పహల్గాంలో ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా వెళ్లి అక్కడ బస చేసి స్థానికంగా దొరికే పూలను సేకరించి బతుకమ్మలు పేర్చి సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. బాలాజీ టూర్ గ్రూప్ సభ్యులు గతంలో మైసూర్ కేరళ ఊటీ కన్యాకుమారి మొదలైన ప్రాంతాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారని బతుకమ్మ పండుగను అన్ని రాష్ట్రాలకు విస్తరింప చేస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని వారికి సూచించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సన్మానం పొందిన వారిలో దేవరుప్పుల మండలం నుండి బుర్ర రమేష్ లలిత శివగారి కిరణ్ కుమార్ రజిని మరియాల రమేష్ మంజుల పాశికంటి యాదగిరి సుజాత గైని శంకర్ ఉపేంద్ర దేశబోయిన రామన్న గీతాంజలి పసునూరి సోమరాజు మంజుల భోంపల్లి సంతోష్ సుజాత గుణవర్ధన్ పద్మ బుక్క ప్రవీణ్ రుక్మిణి బిట్ల మల్లేశం జయశ్రీ విజయ్ ఉమాదేవి అజ్మీర బీమా సరిత అజ్మీర ఈర్య సుహిత అంకం రవీందర్ లక్ష్మీ చాడ రవి వనజ పొట్ట బత్తిని భాస్కర్ శైలజ నాగభూషణం మమత యాకయ్య సుజాత దోసపాటి శ్రీనివాస్ శ్రీలక్ష్మి ఉప్పుగల్లా శ్రీనివాస్ విజయలక్ష్మి రాగి సురేష్ కవిత కొండ శ్రీనివాస్ శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## - బీసీ రిజర్వేషన్ కోసం జరిగే బంద్ కు ప్రజా సంఘాల మద్దతు
## - సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ చిర్ర యాకన్న



దంతాలపల్లి,అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): బీసీలకుబీ42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,బిసి రిజర్వేషన్ కోసం ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల మద్దతు ఉంటుందని సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న అన్నారు.దంతాలపల్లి సబ్ డివిజన్ కేంద్రంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో గురువారం కామ్రేడ్ జక్కుల యాక సాయిలు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ చిర్ర యాకన్న మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది.న్యాయ సమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,కుల సంఘాలు పాల్గొని బందును విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం న్యాయపరమైన డిమాండ్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్,అటు కేంద్ర ప్రభుత్వం, పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా ఉన్నదని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు,సంస్థలు బీసీల రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొని సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉడుగుల పెద్ద లింగన్న, లింగన్న,నక్క యాకన్న,గద్దల లింగన్న, సంపత్,వల్లపు సాయిలు,జక్కుల యాక సాయిలు, దొనకల్ ఎల్లయ్య, సాజన్,ఉపేంద్ర, యాసారపు యాకమ్మ పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు

## - నిరుపేదలకు, విద్యార్థులకు, బట్టలు టీషర్ట్స్, పెన్నులు, బుక్స్ పంపిణీ
## - బనిశెట్టి విజయ వెంకటేష్ లను అభినందించిన పెద్దాడ యోహాను



కేసముద్రం,అక్టోబర్ 16: కేసముద్రం మునిసిపల్ కేంద్రానికి చెందిన పీడీఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, గంగవరం మండ లంలో మన్యంలో మహా ఘనుడు కార్యక్రమం ద్వారా మన్యం నిరుపేద ప్రజలకు,విద్యార్థిని విద్యార్థులకు,యువకులకు షర్ట్స్,పాయింట్స్, చీరలు, పంజాబీ డ్రెస్సెస్,టీ షర్ట్స్,పెన్నులు, పెన్సిల్లు, నోట్ బుక్స్, బియ్యం, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయ వెంకటేష్ దంపతులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేవుని దయతో ప్రపంచమంతా సేవా కార్యక్రమాలు చేయాలని ఆశ కలిగి ఉన్నామని, అందుకు దేవుని దీవెనలు, ప్రజల దయ మాపై ఉండాలని కోరారు.కాగా గత మూడు సంవత్స రాలుగా విజయ వెంకటేష్ దంపతులు నిరుపేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తు న్నారని తెలుపుతూ వారిని మన్నెంలో మహా ఘనుడు, ప్రోగ్రాం అధ్యక్షులు పెద్దాడ యోహాన్ అభినం దించారు. ఈ కార్యక్రమం లో శైలేష్, పీటర్,మాదాసు ససారంగం, కొర్నేలి,భీమ శేఖర్,మణికుమార్, ,చంద్రశేఖర్, మణికుమార్, జ్యోతి, దెబోర, దుర్గాప్రసాద్, మనోహర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూస్ నోట్ బుక్స్ అందజేత



దేవరుప్పుల అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోలి చిన్న ఉప్పల్ రెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోలి చిన్న ఉప్పల్ రెడ్డి కూతుర్లు సంకీర్తన - కార్తీక్ రెడ్డి, సింధు - సందీప్ రెడ్డి విద్యార్థులకు రూ.30 వేలు విలువచేసే షూస్ నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగికులు మాట్లాడుతూ విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అలాంటి పేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మర్రి పట్టాభి రామిరెడ్డి బూత్కూర్ అశోక్ రెడ్డి ఈదునూరి నరసింహారెడ్డి, ఈదునూరి రామచంద్ర రెడ్డి గడ్డం సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు రవీందర్ రెడ్డి

## - అప్పటి ఎమ్మెల్యే బెదిరించి కాంగ్రెస్ పార్టీకి దూరంగా చేసిండు
## - టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్



బచ్చన్నపేట అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : పోచన్నపేట ,నారాయణపురం సదాశివపేట, నక్కవానిగూడెం, కాశి నగర్, గ్రామాలలో రైతులు విద్యుత్ ఓల్టేజి సమస్యలతో రైతులు బాధపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్ స్టేషన్ ను మంజూరు చేయిస్తే అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాలని బెదిరించడంతో, సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రజల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండి ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు మాసాపేట రవీందర్ రెడ్డి అని టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ అన్నారు. జనగామ నియోజకవర్గం లో ఐదు మండలాలకు తపాస్పల్లి రిజర్వాయర్ నుండి రావలసిన నీళ్లను సిద్దిపేట జిల్లాకు గత పది సంవత్సరాలుగా నీళ్లు తరలి వెళ్తున్న అప్పటి ఎమ్మెల్యే ,ఇప్పటి ఎమ్మెల్యే మౌనంగా ఉండి వారికి సహకరించి నేడు ఇక్కడి ప్రాంతానికి నీళ్లు రాకుండా ప్రధాన కారణం బిఆర్ఎస్ నాయకులు అని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ నాయకులతో, రైతులతో కలిసి నీటి విషయంలో తపస్పల్లి రిజర్వాయర్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి జనగామ నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వర్షానికి రైతులు నష్టపోతే నష్టపరిహారం చెల్లించలేదు, ఏ ఒక్కరోజు కూడా రైతులను పరామర్శించలేదు. ప్రజలు తినే సన్నబియ్యం కు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తుంటే దొడ్డువడ్లకు బోనస్ ఇవ్వాలంటే పల్లా రాజేశ్వర్ రెడ్డి సన్న బియ్యం ను వ్యతిరేకిస్తున్నట్లే అని తెలియజేశారు. రైతులను మోసం చేసి నీటిని సిద్దిపేట ప్రాంతాన్ని తరలించిన బిఆర్ఎస్ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ గ్రామంలో కూడా ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్ల మహేందర్, రమేష్, పోచన్నపేట యూత్ అధ్యక్షులు అనిల్, శ్రీనివాస్, మల్లేష్, కర్ణాకర్ కార్యకర్తలు ,నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కుమ్మరి కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## - సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన నాంపల్లి ప్రభాకర్



కమలాపూర్ అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుమ్మరి కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ బుధవారం హనుమకొండ జిల్లా కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు నాంపల్లి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమాజంలో పుట్టి పెరిగిన ప్రతి మనిషికి చావు బ్రతుకుల్లో తోడుండి కాటిదాకా సాగదులే కుమ్మరి కులస్తులను గత ప్రభుత్వం విస్మరించిందని గుర్తు చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ లు అమలు చేసేలా చూడాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రాజకీయంలో కుమ్మరి కులస్తుల ప్రాధాన్యత పై మంత్రి వర్గంలో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రభాకర్ తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బారాస నాయకులు

గూడూరు అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం మండల కేంద్రంలోని చంద్రు గూడెం నివాసి తవ్వల పాపయ్య మృతిచెందగా మండల బారసా నాయకులు వారి ఇంటికి వెళ్లి తవ్వల పాపయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్, గూడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్, సీనియర్ నాయకులు బొంత రాములు, మాలోత్ రాజారాం, ఎలమందల రవీందర్, బత్తుల యాదగిరి, దోమ వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.



# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్
- బిసి బంద్ పోస్టర్ ఆవిష్కరణ



హసన్పర్తి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య) : హన్మకొండలోనీ నక్కలగుట్ట కాకతీయ హరిత హెూటల్ లో ఈ నేల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బీసీ బంద్ విజయవంతం చెయ్యాలని బంద్ పోస్టర్ ను గురువారం బీసీ జేఏసీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ రాష్ట్రములో విద్య, కార్పొరేట్ రంగాలు అన్ని అగ్రవర్ణాల గుప్పిట్లో ఉన్నాయిని, ఈ బంద్ ను విఫలం చెయ్యాలని కుట్రలు చేస్తున్నారని, బంద్ కు సహకరించకపోతే ఖబర్దార్ అని అన్నారు. ఈ నేల 18 న జరుగుతున్న బంద్ కు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హల్ లు, హెూటల్, బస్సులు, ఆటోలు, షాపింగ్ మాల్ లు,ఇంకా మిగితా అన్ని సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ప్రభుత్వం దాన్ని కాపాడుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కాపాడుకోలేని ప్రభుత్వం అసలు కులగణన ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో ఇలాంటి డిమాండ్ లేకున్నా చట్టం తక్షణమే రూపొందించారు. కాని బీసీ వర్గాల సమస్యలు దశాబ్దాలుగా ఉన్నప్పటికీ ప్రాధాన్యత ఇవ్వకపోవడం బీసీల పట్ల బిజెపి వైఖరి తెలియజేస్తుందన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ కూర కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ.. రిజర్వేషన్ల కోసం చేసే పోరాటాలను, రాజ్యాధికార పోరాటాలు మిళితం చేసి సరికొత్త ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం బీసీ సమాజం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మరావు బీసీ జేఏసీ నాయకులు దొడ్డపల్లి రఘుపతి, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మేలా శోభరాణి, గడ్డం భాస్కర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు సమ్మయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు గిరిబోయిన రాజయ్య యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సురేష్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సాంబరాజు అంకయ్య, గోపా జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి, అరేగంటి నాగరాజు, పాండవుల సురేష్, మాదం పద్మజదేవి, తెల్ల సుగుణ - కిషోర్, తాడిశెట్టి క్రాంతి, దాడబోయిన శ్రీకాంత్ యాదవ్, గంగపురం వేణుమాధవ్, ఏరుకొండ పవన్ గౌడ్, గొట్టే మహేందర్ పాల్గొన్నారు.



# బాలికల పాఠశాలలో వైద్య పరీక్షలు





ఆత్మకూరు అక్టోబరు 16, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడ్ లోగల మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర బృందం జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీహెచ్ఎస్ డాక్టర్ పుష్ప లీల, ఎం పి హెచ్ ఎస్ సంపత్( ఎం), రాజ్య లక్ష్మి (ఎఫ్) ఎల్లమ్మ మరియు ఉమ విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,అనారోగ్యంగా ఉన్నవారికి తగిన మందులు అందచేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచిస్తూ దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా ఆకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన వారికి సి ఆర్ పి ఎలా చేయాలో విద్యార్థుల పట్ల ప్రత్యక్షంగా చేసి చూపించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రచారం



దామెర:సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని ఊరుగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బాకీ కార్డులపంపిణీ కార్యక్రమం లో భాగంగా ఊరుగొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనాటి సునిల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇంటింటి కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఒక ఆసక్తికర సన్నివేశం జరిగింది. బాకీ కార్డు పంచుతున్న సందర్భంలో ఒక కార్యకర్త ఇంటి లోపలికి ఆహ్వానించి రైతుబంధు తనకు రావట్లేదని బిఆర్ఎస్ శ్రేణులకు వివరించాడు. తదనంతరం బిఆర్ఎస్ శ్రేణులు ఇంటి బయటకు వెళ్లే క్రమంలో అతను చేసిన పనికి అవాక్కయ్యారు. అందరూ బయటకు వెళ్తారని ఊహించి గేటుకుబయట తాళం వేసి చల్లని పానీయాలు తీసుకువచ్చి టిఆర్ఎస్ శ్రేణులకు ఇవ్వడం జరిగింది. ఈ సంఘటనతో బిఆర్ఎస్ పై ప్రజలకు ఉన్ననమ్మకాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలీ,జిల్లా బిఆర్ఎస్ నాయకులు బండి సతీష్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గండు సుదర్శన్,బిఆర్ఎస్ నాయకుడు పోలెపాక ఆరోగ్యం,ఆటో యూనియన్ అధ్యక్షుడు పోలెపాక రాజు, మాజీ ఉపసర్పంచ్ విద్యాసాగర్,జన్ను సాంబయ్య,పోలెపాక రాజేందర్, జన్ను వినయ్, కందికొండ నాగరాజు,గొల్లపెల్లి కొమురయ్య,పోలేపాక లక్ష్మినారాయణ, జన్ను సదయ్య,సాంబారి నరేష్, అక్కెల్లశ్రీనివాస్,మన్న రమేష్, మన్న విజేందర్, పోలెపాక రమేష్,జన్ను శ్రీను,జన్ను సుమన్, పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి



కమలాపూర్ అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : ప్రతి ఒక్కరు సిపిఆర్ నేర్చుకోవడం వలన సమాజానికి ఎంతో ఉపయోగకరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ అన్నారు. గురువారం కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల లో సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మన కళ్ళ ఎదుట ఎవరైనా గుండె నొప్పితో పడిపోతే వెంటనే 108 కి ఫోన్ చేసి ఆ వాహనం వచ్చే లోపు ఛాతీ మధ్య భాగంలో చేతులతో ఒక్క సెకెన్ కి రెండు సార్లు ప్రెస్ చేయాలన్నారు. అలా 30 సార్లు ప్రెస్ చేసి ముక్కు మూసి నోటితో గాలిని ఊదాలన్నారు. విద్యార్థులకు ప్రత్యక్ష ప్రదర్శనతో డాక్టర్ నాగరాజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో ప్రాణ రక్షణ చర్యలు చేపట్టే నైపుణ్యం అందించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి అవగాహన ఉండేలా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి.రవీందర్, డాక్టర్ అరుణ్, హెల్త్ అసిస్టెంట్ రాము, బాబు పాల్గొన్నారు.



# పోషక పంటల సాగుతోనే భవిష్యత్తుకు రక్షణ








దంతాలపల్లి,అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు మన పెద్దలు. మారుతున్న జీవనశైలి,బిజీ షెడ్యూల్ ఉరుకుల పరుగుల జీవనశైలితో తీసుకునే ఆహారానికి అంతగా ప్రాముఖ్యత ఇవ్వకపోవడంతో సమాజంలో ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. శరీరానికి సరిపడా పోషకాలు అందే ఆహారం తీసుకోవడం ఆరోగ్య రక్షణలో అతి ముఖ్యమైన అంశం. సమతుల ఆహారం తీసుకోవడంలో ప్రజలందరికీ సరియైన అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది, లేనిపక్షంలో వయసుతో సంబంధం లేకుండా యువత,చిన్న పిల్లలు గుండెపోటు వివిధ రకాల జబ్బులతో మరణాలకు చేరువవుతున్నారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి.పోషక పంటల సాగుతోనే భవిష్యత్తుకు రక్షణ ఆహారం అంటే ఆకలి తీర్చేది ఆకలి తీర్చే పంటలు సాగవుతున్న సురక్షిత పోషకార పంటల సాగులో వెనుకబడి ఉన్నాం. ప్రధాన ఆహార పంట వరిని లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నప్పటికీ, పప్పుధాన్యాలైన కందులు,పెసర,మినుములు,కూరగాయలను కేవలం ఎకరాల్లో సాగు చేస్తున్నారు. చిరుధాన్యాలు సజ్జలు రాగులు, కొర్రలు వంటివి సాగు కనుమరుగవుతుంది. ప్రజలకు, రైతన్నలకు అవసరమైన పోషక ఆహార వ్యవసాయ ఉత్పత్తుల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ విధానాలను తీసుకురావలసిన అవసరం ఉన్నది. రోజు మనిషికి 2000 నుంచి 2500 క్యాలరీల శక్తి అవసరం. అందులో సగభాగం కూరగాయలు ఆకుకూరలు,30 శాతం చిరుధాన్యాలు ఉండాలి కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి ఆహార నియమాలను పాటించడం లేదు. అధిక పోషక విలువలు ఉండే పప్పు ధాన్యాలు, కూరగాయలు,నూనెగింజల పంటల సాగు కొరకు ప్రభుత్వం కోతుల బెడదను నివారించి, ప్రోత్సాహకంగా కొంత రాయితీని,మేలు రకాల విత్తనాలు,యంత్రాలను ఇవ్వవలసిన అవసరం ఎంతైన ఉన్నది. ఆహార పదార్థాలను వ్యర్థం చేయకుండా భూమిని,నీటిని జీవన వైవిధ్యాన్ని కాపాడవలసిన అవసరం ఉన్నది. వైద్యులు,ఆరోగ్య కార్యకర్తలు,వ్యవసాయ శాఖ అధికారులు, పోషకార నిపుణులు సమతుల్య ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలను చైతన్య పరచాలని,దీని కోసం ప్రత్యేక సమావేశాలు, సదస్సులు నిర్వహించ వలసినటువంటి ఆవశ్యకత ఉన్నది.



# హెల్త్ ప్రొఫైల్, డైట్ మెనూ పాటించాలి

- ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



కురవి అక్టోబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్, డైట్ మెనూ పాటించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు.గురువారం కురవి మండలం నేరేడ గ్రామంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, తరగతి గదులు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు బోధన,విద్యా సామర్థ్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఏఐ డిజిటల్ తరగతులద్వారా విద్యార్థులకు ప్రతీ సబ్జెక్టు మీద విద్యా సామర్థ్యాలను పెంపొంది%శీ%చాలని, అందుకు అనుగుణంగా సంబంధిత టీచర్స్, సంసిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు,. షెడ్యూల్ ప్రకారం పిల్లల యొక్క హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలని వారి యొక్క ఆరోగ్య మానసిక సమస్యలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని, వసతి గృహంలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వసతి గృహాల పరిసరాలు తరగతి గదులు మరుగుదొడ్లు తదితర ప్రదేశాలలో క్రమం తప్పకుండా పక్కాగా సానిటేషన్ నిర్వహించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాలు,అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్ ద్వారా మూడు రోజులు అన్ని వసతి గృహాలను తనిఖీలు పరిశీలనలు చేశారని, హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమం లో స్థానిక వసతి గృహం స్పెషలాఫీసర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రీయ పోషణ మాసం సామూహిక సీమంతాలు

- కార్యక్రమంలో పాల్గొన్న కొడకండ్ల సిడిపిఓ సత్యవతి





కొడకండ్ల,అక్టోబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కొడకండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో కొడకండ్ల సిడిపిఓ సత్యవతి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు.ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు.ఒక కుటుంబం,గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు.పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్,గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు,అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల డిప్యూటి తహసిల్దార్ పద్మజ, డాక్టర్ భారతి, ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిద్ధి మల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లు ,అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- దళారుల నమ్మి రైతులు మోసపోవద్దు
- మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత





బచ్చన్నపేట అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) :బచ్చన్నపేట మండలంలోని చిన్న రామచర్ల, ఆలింపుర్ గ్రామాల లో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, ఏపిఎం రవి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2389, సాధారణ వడ్లకు 2369, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో. ,సిసి నరసింహులు, ఆర్ ఐ వంశీ, పంచాయతీ సెక్రెటరీ భానుచందర్,వెన్నెల సంఘం, అధ్యక్షురాలు సంపతి కమల, కురం లక్ష్మి, కాసర్ల లావణ్య, కాసర్ల రమ, ఎండి యాకోబ్, కుడి కందుల భవాని, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి హరిబాబు,మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యనాథ్, మహమ్మద్ మసూద్, రమేష్, నరేష్, కావ్య రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, కర్ణాకర్, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమే జీవనాధారం

**-పేద రైతులకు అందుబాటులో సరసమైన ధరల్లో పనిముట్ల తయారీ**
**- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- నిర్వాహకుడు నాయకపు కళ్యాణ్**





దంతాలపల్లి,అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): కులవృత్తులు అణగారిపోతున్న తరుణంలో మా వంశపారంపర్యంగా వస్తున్న అద్భుత కళానైపుణ్యాన్ని నేర్చుకొని వ్యవసాయ పరికరాలను తయారు చేస్తూ నిప్పుల కొలిమినే జీవనాధారంగా ఎంచుకున్నానని నాయకపు కళ్యాణ్ అన్నాడు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన రిత్విక కమ్మరి కొలిమి ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో సరసమైన ధరల్లో పనిముట్లను అందిస్తున్నట్లు,ఆధునికమైన మిషన్ ద్వారా రైతులకు కావాల్సిన నాగండ్లు,కొడవళ్ళ,కత్తులు,గొడ్డళ్లు,గీత వివిధ రకాల చేతి వృత్తి దారులకు కావలసిన పనిముట్లను వారు కోరిన విధంగా వివిధ రకాల డిజైన్లతో తయారుచేసి అందిస్తున్నానని, పేద మధ్యతరగతిలో పుట్టిన నేను కుటీర పరిశ్రమను ఏర్పరచుకొని రైతులకు కావలసిన పనిముట్లను తయారు చేసి నాణ్యతతో కూడిన పనిముట్లను అందిస్తున్నానని,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణ్ కోరారు.



## జూబ్లీహిల్స్‌లో సునీత గెలుపు కొరకు జోరు ప్రచారం

**- ఉద్యమకారుడు పదాల వెంకటేశ్వర్లు**



కొడకండ్ల,అక్టోబర్16 మేజర్ న్యూస్ (సూర్య) జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ అబ్యర్థి మాగంటి సునిత గెలుపు నల్లేరు పై నడుకేననీ తెలంగాణ సీనియర్ ఉధ్యమకారుడు పడాల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మదిరా నగర్ డివిజన్ ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరావు ఆధ్వర్యంలో 139,140బూతు లో మంత్రి ఎర్రబెల్లి తో కలిసి ప్రచారం లో మాగంటి గోపీనాద్ మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా చేసీ ఈ ప్రాచారంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూమధిర నగర లో139,140బూతులలో సున్నితమ్మకు బారీ మెజార్టీ కాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విన్నూతన రీతీలో ప్రచారం చేయడం విశేమన్నారు, బడుగు బలహీన వర్గాలు, వ్యాపారులు, మహిళా లు, యువకులు, విద్ధావేత్తలు, సున్నితమ్మ గెలుపు కొంచెం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## సునీత గెలుపే లక్ష్యంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి విస్తృత ప్రచారం





దేవరుప్పుల అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపునే లక్ష్యంగా మధుర నగర్ లో పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలలో ఉత్సాహం నింపుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ నగర అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని ఓటర్లకు గుర్తు చేశారు. ప్రచారం సందర్భంగా స్వర్గీయ మాగంటి గోపీనాద్ ప్రజా సేవా కార్యక్రమాలను వివరించి, ఆయన చేపట్టిన అభివృద్ధి పథాన్ని కొనసాగించేందుకు ఆయన సతీమణి శ్రీమతి సునీత ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేద్దాం మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జై తెలంగాణ జై జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకే మన ఓటు అనే నినాదాలతో గళమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ కుమార్ పాలకుర్తి నియోజకవర్గం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**- ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి**
**- సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ**



చెన్నారావుపేట అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ నర్సంపేట పరిధిలోని చెన్నారావుపేట, తిమ్మరాయన్ పాడ్ సెక్టార్ సూపర్వైజర్లు రాధా, పారిజాతం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ ముఖ్య అతిథులుగా హాజరై. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీలో బాలింతలు కిశోర బాలికలు, చిన్నపిల్లలు ప్రోటీన్స్,విటమిన్లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహారపదార్థాలను సమృద్ధిగా తీసుకోవాలని తెలిపారు. స్త్రీల రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సరైన పోషణకహారం తీసుకోవడం స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా,మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారాలు అధికంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్స్ శ్రీలత,అనిత, ఐకెపి సభ్యులు సీసీ కట్టయ్య , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు .







# ఐకెపి సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత
- దళారులను నమ్మి మోసపోవద్దు
- ఐకెపి సెంటర్లను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



తరిగొప్పుల అక్టోబర్ 16 మేజర్ న్యూస్ సూర్య దళారుల నమ్మి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత అన్నారు గురువారం రోజున మండలంలోని అబ్దుల్ నాగారం, అక్కరాజు పల్లి పోతారం గ్రామాలలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రలను వారు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ఒక క్వింటాలకు 2389 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందని మండలంలో దళారి వ్యవస్థను నమ్మి రైతులు మోసపోకుండా మండల రైతులు ఐకెపి కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని వారు సూచించారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల రైతులు అధికారులు మండల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పహేల్గంలో బతుకమ్మ ఆడిన జనగామ మహిళలు



జనగామ టౌన్ అక్టోబర్ 16మేజర్ న్యూస్ సూర్య : జమ్మూ కాశ్మీర్లో పహేల్గంలో బతుకమ్మ ఆడిన జనగామ బాలాజీ టూర్ గ్రూప్ మహిళలు సమస్యాత్మక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లో నీ పహేల్గంలో బతుకమ్మ ఆడిన బాలాజీ టూర్ గ్రూప్ మహిళలను మరియు వారి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు గౌరవ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించారు . అనంతరం వారికి తెలంగాణ రుచులతో కూడిన వంటకాలను సిద్ధం చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు... ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పహేల్గాం వెళ్లాలంటేనే భయపడే ప్రస్తుత పరిస్థితులలో , ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా వెళ్లి, అక్కడ బస చేసి, అక్కడ స్థానిక పూలను సేకరించి బతుకమ్మ పేర్చి సద్దుల బతుకమ్మ ఆడటం అనేది చాలా గొప్ప విషయమని కొనియాడారు... ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నుండి బుర్ర రమేష్ లలిత, శివగారి కిరణ్ కుమార్ రజిని, జంగిటి గుణవర్ధన్ పద్మ, మరియాల రమేష్ మంజుల, పాశికంటి యాదగిరి సుజాత,భోంపల్లి





సంతోష్ సుజాత, బుక్క ప్రవీణ్ రుక్మిణి, బిట్ల మల్లేశం జయశ్రీ, విజయ్ ఉమాదేవి, అజ్మీర బీమా సరిత , గైని శంకర్ ఉపేంద్ర, దేశబోయిన రామన్న గీతాంజలి, పసునూరి సోమరాజు మంజుల,పొట్టబతిని భాస్కర్ శైలజ,కొండ శ్రీనివాస్ శ్రీదేవి,అంకం రవీందర్ లక్ష్మీ, చాడ రవి వనజ, నాగభూషణం మమత ,యాకయ్య సుజాత, దోసపాటి శ్రీనివాస్ శ్రీలక్ష్మి, ఉప్పుగల్లా శ్రీనివాస్ విజయలక్ష్మి, రాగి సురేష్ కవిత దంపతులు పాల్గొన్నారు.

# నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలి

- డిఎంహెచ్ఓ రవి రాథోడ్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించిన డిఎంహెచ్ఓ



నెల్లికుదురు అక్టోబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని డి ఎంహెచ్ ఓ రవి రాథోడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ వైద్యాధికారులతో,ఆశా వర్కర్లతో ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించడంజరిగిందని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ టీబి వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించాలనిఅన్నారు. గ్రామాలలో వ్యాక్సిన్లపై అవగాహన కల్పించాలని, రోగులకు అందుబాటులో ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఎం సి హెచ్ సారంగం, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శారద, సిహెచ్ఓ శాంతమ్మ, సూపర్వైజర్ వసంత కుమారి,సుల్తానా, ఏఎన్ఎంలు,ఆశాలు ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

కొడకండ్ల,అక్టోబర్ 16మేజర్ న్యూస్ (సూర్య) : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. దేవరుప్పుల వాగు నుంచి కొడకండ్లకు ఇసుకను తరలిస్తుండగా గురువారం ఎస్సై రాజు పెట్రోలింగ్ లో ఉండగా ట్రాక్టర్ లను ఆపి ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలు చూయించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో పట్టుకుని స్థానిక పోలీసస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఎస్.కె హైదర్ తండ్రి చిన్న కాశి 35 సంవత్సరాలు,ముస్లిం గ్రామం దాదాసాహెబ్ కాలనీ, దేవరుప్పుల, టి ఎస్ 27 ఈ 1515, ఎస్ కె హుస్సేన్ తండ్రి కమల్, 28 సంవత్సరాలు, ముస్లిం, గ్రామం రంగరాయ గూడెం, స్టేషన్ఘన్పూర్, 3. ఎస్ కె దిలీప్,తండ్రి సుబాన్. 21 సంవత్సరాలు ముస్లిం, గ్రామ రంగరాయ గూడెం, ట్రాక్టర్ ఓనర్స్ ఎస్ కె హైదర్, ఎస్ కె సుబాన్ తండ్రి నన్నే సాహెబ్ 45 సంల పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రాజు తెలిపారు.

# ఏలేంద్ర భౌతిక దేహానికి నివాళులర్పించిన నాయకులు



నెల్లికుదురు అక్టోబర్16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందినగొల్లపల్లి ఏలేంద్ర అనారోగ్యంతోమృతి చెందడంతోగురువారంభారతీయ జనతా పార్టీమండల ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య గ్రామ బూతు అధ్యక్షులు వేల్పుల సందీప్ తోకలసి మండల నాయకులు ఏలేంద్ర భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.పరామర్శించిన వారిలోజిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మదన్లాల్,పాపారావు మండల అధ్యక్షులు చందురాజు,మండల సీనియర్ నాయకులు యాకిరెడ్డి, తోట రమేష్, యుగంధర్, యాకయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి బుచ్చమ్మ మృతదేహం అప్పగింత

## - లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా మెడికల్ కళాశాలలో చదువుకుంటున్న భావి వైద్యుల పరీక్షల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని గురువారం అప్పగించారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా పరిధిలోని కురవి మండల కేంద్రానికి చెందిన పెండెం బుచ్చమ్మ (105) బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. బుచ్చమ్మ మృతదేహాన్ని అప్పగింత కార్యక్రమం లయన్స్ క్లబ్ అద్యక్షులు డాక్టర్ బి. వీరన్న ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి, డిస్ట్రిక్ట్ బాద్యులు అనుమాల వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ వీరన్న మాట్లాడుతూ ఈ మేరకు కురవికి చెందిన బుచ్చమ్మ తన మరణానంతరం తన మృతదేహం సమాజానికి ఉపయోగపడేలా భావించారన్నారు. బుచ్చమ్మ మేనల్లుడు సీనియర్ పాత్రికేయులు సురేష్ సలహాతో లయన్స్ క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి 10/04/2024న బుచ్చమ్మ నుంచి మెడికల్ కాలేజీకి ఆమె బాడీని అప్పగించడానికి అంగీకార పత్రాన్ని స్వీకరించారని వివరించారు. బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచిన బుచ్చమ్మ మృతదేహాన్ని లయన్స్ క్లబ్ అద్యక్షులు డాక్టర్ బి. వీరన్న ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ వారికి అప్పగించారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్ మాఘవపెద్ది వెంకట్ రెడ్డి, డిస్ట్రిక్ట్ బాద్యులు అనుమాల వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ వీరన్న మాట్లాడుతూ ఈ మేరకు కురవికి చెందిన బచ్చమ్మ తన మరణానంతరం తన మృతదేహం సమాజానికి ఉపయోగపడేలా భావించారన్నారు. సమాజంలో ఏ మతానికి చెందిన వారైనా తమ ఆచారాలను అనుసరించి కాల్చడం, పూడ్చి వేయడం జరుగుతుందన్నారు. కాని చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడేలా భావి వైద్యుల కోసం వారి పరీక్షలకు ఉపయోగపడుతుందని భావించి బుచ్చమ్మ ముందుకు రావడం గొప్ప విషయం అని కొనియాడారు. బుచ్చమ్మ స్ఫూర్తితో సమాజంలో అన్ని వర్గాల ప్రజలు మెడికల్ కళాశాలలకు మృతదేహాలను అప్పగించడానికి ముందుకు రావాలని వీరన్న పిలుపునిచ్చారు. ఇంకా కార్యక్రమంలో మెడికల్ కాలేజీ అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ భరత్ కుమార్,నేత్ర, శరీర, అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరికిపండ్ల అశోక్,శ్రీనివాస్,సంగెం వీరన్న, ఎర్ర నాగేశ్వరరావు, బచ్చమ్మ కుల బాందవులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ స్పెషల్ లీవ్ పిటిషన్

# కొట్టేయడం బాధాకరం

**- 18 న రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు**

**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు**



హనుమకొండ టౌన్, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీం కోర్ట్ గురువారం కొట్టివేయడం అత్యంత బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకు 18న జరగనున్న రాష్ట్ర బంద్ కు బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. .బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు జరగాలంటే 9వ షెడ్యూల్లో చేర్చడం తప్ప మరో మార్గం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగ రంగాల్లో మరియు స్థానిక సంస్థల్లో42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉభయసభలలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపిస్తే పార్లమెంట్లోఆమోదించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. ఆరు ఏడు శాతం లేని అగ్రవర్ణాల పేదల కోసం ఆగమేఘాల మీద పార్లమెంటులో బిల్లు పాస్ చేస పది శాతం రిజర్వేషన్లు ఇచ్చిన బిజెపి 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఎందుకు పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చడంలేదనిప్రశ్నించారు. తెలంగాణలోని బిజెపి కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీలు, బీసీసంఘాలు అఖిలపక్షంతో కేంద్రంపై ఎందుకు ఒత్తిడితేవడంలేదో చెప్పాలన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చాలని జరగనున్న బంద్ లో వ్యాపార వాణిజ్య వర్గాలు విద్యార్థి యువకులు మేధావులు అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ రిజర్వేషన్ల సాధనకై సమర శంఖం పూరించాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

# మిస్సింగ్ కేసు నమోదు




నెల్లికుదురు అక్టోబర్ 16 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని నైనాల గ్రామానికి చెందినమమ్మద్ నూర్ మహమ్మద్(80)గల వ్యక్తికనిపించడం లేదని వారి మనవడుమమ్మద్ అప్సర్ పాషతెలిపారు. గురువారం అప్సర్ పాషాఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రమేష్ బాబుకేసు నమోదు చేసినప్పుడు తెలిపారు.ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారంనూర్ మొహమ్మద్ కుగత కొద్ది కాలంగా మతిస్థిమితం సరిగా లేదని,అక్టోబర్ 14నఅప్సర పాషా ఇంట్లోభోజనం చేసిన తర్వాతతన ఇంటికి వెళ్ళాడనితెల్లవారి వెళ్లి చూస్తేవారి తాత కనిపించలేదని,చుట్టుపక్కల తెలిసిన బంధువుల వద్దకుసమాచారం తెలుసుకో ఎవరి వద్దకు రాలేదనిఎవరికి కనిపించలేదని తెలపడంతోపోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేసినట్లుఎస్ఐ తెలిపారు.తాను ఇంటి నుంచి వెళ్లే సమయంలోతెలుపు రంగు లాల్చి తెలుపు రంగు టోపీ,నీలి నలుపు గల్ల లుంగిధరించాడని,ఎవరికైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని అన్నారు.

# వాసవి అమ్మవారికి ఘనంగా ఒడి బియ్యం కార్యక్రమం



పాలకుర్తి అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం గూడూరు ఆర్యవైశ్య భవనం లో ఉన్న ఆర్యవైశ్య కులదైవమైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పాలకుర్తి ఆర్యవైశ్య మహిళలు మరియు గూడూరు ఆర్యవైశ్య మహిళలు కలిసి శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటుగా వడిబియ్యం సమర్పించుకోవడం జరిగింది. అందులో భాగంగా లోకకళ్యాణం కోసం మరియు అష్ట ఐశ్వర్య ఆయుర్ ఆరోగ్యలతో ఉండాలని కోరుకుంటూ జై వాసవి మాత జై జై వాసవి మాత అని నినాదాలు చేసుకుంటూ గూడూరు చౌరస్తా నుండి ఆర్యవైశ్య భవనం వరకు కాలినడక న అమ్మవారి దగ్గరకు వచ్చి సమర్పించుకోవడం జరిగింది.అదేవిదంగా గూడూరులో పాలకుర్తి రోడ్డు లో ఉన్నటువంటి లక్ష్మీ గణపతి సరస్వతి ఆలయంలో అమ్మవారి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు ధూప దీప నైవేద్యాలతో అంగరంగ వైభవంగా వడిబియ్య కార్యక్రమం సమర్పించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్యవైశ్య అధ్యక్షులు పట్టూరి శ్రీనివాస్, జనగామ జిల్లా ఆర్యవైశ్య మహిళ విభాగం నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన వరంగల్ సి.పి దంపతులు



పాలకుర్తి అక్టోబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామంలో ఉప్పునూతల మల్లయ్య అరుణ దంపతుల ఏకైక కూతురు సౌమ్య-వెంకటేష్ లనిశ్చితార్థ వేడుకకు వరంగల్ సి.పి సన్ ప్రీత్ సింగ్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ప్రస్తుతం సౌమ్య వరంగల్ సి పి ఆఫీస్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంది.